ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -52 పేజీలు - 06 వెల - 04/-

ఆదివారం 22 ఫిబ్రవరి 2026

# పరిశుభ్రతకు పెద్దపీట

**పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం -పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం -వినుకొండ సభలో సీఎం చంద్రబాబు వెల్లడి**

పల్నాడు **ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను.ఖమిగతా 2లో...




## అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

**ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే**

**కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.మిగతా 2లో...

## ఏపీ లిక్కర్ కేసులో వాసుదేవరెడ్డి అరెస్ట్

**ఏపీబీసీఎల్ మాజీ ఎండి వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేసిన సీఐడీ**

**ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలు చోరీ చేశారంటూ కేసు నమోదు**

**ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉన్న వాసుదేవరెడ్డి**

అమరావతి,**ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
ఏపీ లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మరో అరెస్ట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) మాజీ ఎండీ, ఐఆర్టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంకు సంబంధించి విజయవాడలోని ఏపీబీసీఎల్ కార్యాలయం నుంచి ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలను చోరీ చేశారంటూ ఆయనపెమిగతా 2లో...



## ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

**ఏపీ సమ్మిట్‌లో నిన్న మధ్యాహ్నం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన**

**టీ షర్టులు విప్పేసి నినాదాలు చేసిన వైనం**

**అందరూ సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందన్న జగన్**

అమరావతి,**ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. మిగతా 2లో...



## దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్

నిఘా వర్గాల హెచ్చరికలు జారీ

ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర



## అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తాం



**నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే: అమిత్ షా**

**అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా**

**కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ**

న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు.మిగతా 2లో...

## దత్తత గ్రామం కొణిదెలలో అభివృద్ధి

**ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతున్న పవన్**

**సొంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు**



అమరావతి,**ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు. గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారుమిగతా 2లో...

## కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

**అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి**

**డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు**

**ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం**

**భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి**

**డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

వికారాబాద్, **ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్దాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మిగతా 2లో...



## కోర్టు తీర్పుపై ట్రంప్ యుద్ధం..

**విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ సంచలన ఆరోపణలు!**

**సుప్రీంకోర్టు తీర్పు తీవ్ర నిరాశ కలిగించిందన్న ట్రంప్**

**న్యాయమూర్తులపై విదేశీ శక్తుల ఒత్తిడి ఉందేమోనని అనుమానం**

**కొత్తగా 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధింపు**

**అవసరమైతే వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక**



## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వడ్డెర కుల బంధువుల కొరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
శనివారం నాడు నంద్యాల జిల్లా హెడక్వాటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వడ్డెర కులబంధువుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల వారీగా పర్యటన లో భాగంగా మన ఐకాన్ శ్రీ వడ్డె ఓబన్న సొంత జిల్లా అయినటువంటి నంద్యాల జిల్లా నుండి గ్రీవెన్స్ డే కార్యక్రమం శ్రీ మల్లె ఈశ్వర్ రావు టవడ్డెర సంక్షేమం & అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ఊ సమక్షంలో మీ కోసం-మీ ఈశ్వర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కులభందులు తెలిపిన సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, సమస్యలకు తగిన పరిష్కారం అందేలా చూస్థానానికి చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమం లో మంజుల సుబ్బారాయుడు,పీవీ సుబ్బయ్య,వడ్డె జనార్దన్, బాల నరసింహుడు, చల్లా మద్దిలేటి(నంద్యాల), బివిఎన్ రాజు, కేతన సురేష్ మరియు వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందచారికి తెలుగు భాష ప్రతిభ పురస్కారం.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఫిబ్రవరి 21:**
బనగానపల్లె మండలం శ్రీ జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ బ్రహ్మానందచారికి నెల్లూరు కి చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే మురళీమోహన్ రాజు మాతృపాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మానంద చారి గత 25 సంవత్సరాల నుంచి 1625 సామాజిక సేవలు చేయడమే కాకుండా తెలుగు భాష పై చేస్తున్న కృషిని గుర్తించి బ్రహ్మానందచారికి తెలుగు భాషా ప్రతిభా పురస్కారం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బాల సరస్వతి భజన మండలి అధ్యక్షుడు బాల హనుమంతు మరియు వారి సభ్యులు బ్రహ్మానంద చారిని ఘనంగా సన్మానించి పురస్కారం అందజేయడం జరిగినది. తనకు పురస్కారం ఇచ్చిన నెల్లూరుకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్ రాజు కు తన సన్మానించిన పలుకూరి గ్రామస్తులకు బ్రహ్మానంద చారి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బాల సరస్వతి భజన మండలి అధ్యక్షుడు బాల హనుమంతు కొండలరావు శీను మరియు పలుకూరు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

## నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు పంపిణి.

**..కిట్లను పంపిచేసిన హాస్పిటల్ చైర్మన్ నెరవాటి వినోద్ కుమార్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో టీబీ పేషెంట్లకు న్యూట్రిషనల్ కిట్లను పంపిణీ చేసినట్లు డాక్టర్ నెరవాటి అరుణకుమారి డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ నీ క్షయ మిత్ర టిబి పేషెంట్లకు ఉచితంగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహారాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను పరామర్శించిన కంచర్ల సురేష్ రెడ్డి తాటికొండ బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఫిబ్రవరి 21:**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజయవర్గం బండిఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామం మజారా బరకల కాలనీ నందు నివాసం ఉంటున్న ఎరుకలి మల్లె సాలమ్మ, షేక్ మౌలాలి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి మరియు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు తన స్వ గ్రామస్తులైన బాధితుల ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అంతేకాకుండా మల్లె సాలమ్మకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కంచర్ల సురేష్ రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సాయం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం పట్టణం నందు పై అధికారులతో మాట్లాడి మన తెలుగుదేశం పార్టీ తరఫున అందచేసే విధంగా చూస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ బాల కార్మికుల పునరవాస సంస్థ కార్యాలయానికి దిక్కెవరు..?

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
డి ఆర్ డి ఏ నా, లేబర్ డిపార్ట్మెంట్ ఆ, సమగ్ర శిక్షణ నా? జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్వచ్ఛంద సంస్థల వారికి నిధులు మంజూరు చేయాలని వేడుకోవడం జరిగింది. నిధులు రాక అల్లాడుతున్న స్వచ్ఛంద సంస్థల సిబ్బంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న జాతీయ బల కార్మిక పునవ సంస్థ 1996 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ కే రాజు కర్నూలు జిల్లాకు ప్రత్యేకంగా 200 పాఠశాలల మంజూరు చేయించారు. అప్పట్లో చాలా బాగా స్వచ్ఛంద సంస్థల నిర్వాకులు నిర్వాకులు బాల కార్మికులు నిర్వహణ కొరకు చాలా బాగా పని చేశారు. కానీ 2008 నుండి ప్రాజెక్ట్ డైరెక్టర్ల నిర్లక్ష్యం కారణంగా సక్రమంగా నిధులు తెప్పించడంలో విఫలమయ్యారు. అప్పుడప్పుడు జిల్లా కలెక్టర్ల చర్వలతో కొంచెం నిధులు రావడం జరిగింది. కానీ కొంతమంది ప్రాజెక్ట్ డైరెక్టర్ల స్వార్థంతో 2011నుండి 2015 వరకు కొంతమంది ఎన్జీవోలకు నిధులు ఇవ్వకుండా స్వచ్ఛత సంస్థలు నిర్వాకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఉమ్మడి జిల్లాల ఎన్ సి ఎల్ పి నిర్వాకులు ఎన్నోసార్లు కలెక్టర్ దృష్టికి పీడీల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి న్యాయం




జరగలేదు ఎంతోమంది రాజకీయ నాయకులకు చెప్పిన కూడా అధికారులు డి ఆర్ డి పి డి గాని లేబర్ డిపార్ట్మెంట్ గాని ఇలాంటి చర్యలు తీసుకోలేదు. 2022లో కేంద్ర ప్రభుత్వము సమగ్ర శిక్షకు ఆ యొక్క ఎన్సీఎల్పీ ప్రాజెక్టును సమగ్ర శిక్షకు అప్ప చెప్పినారు. ఇంతవరకు సమగ్ర శిక్ష వారు గాని జాతీయ బాల కార్మిక పురవాస సంస్థవారు గాని పాఠశాల నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిధులు మంజూరు చేయలేదు కానీ ఎన్సీఎల్పీ సంస్థలో పనిచేసే సిబ్బందికి జీతాలు వస్తున్నాయి. ఎవరు ఇస్తున్నారు వారికే తెలియాలి. ఆఫీసు కంప్యూటర్లు మాయమయ్యాయి జీపులు మాయమయ్యాయి ప్రొజెక్టర్లు మాయమయ్యాయి. ఈ విషయమై కొత్తగా వచ్చినటువంటి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి ని వచ్చిన సంస్థల ప్రతినిధులు కలిసి రావలసిన బకాయిల గురించి కలెక్టర్ కి వివరించారు. జాతీయ బాల కార్మిక పురాణ వాస సంస్థకు జిల్లా కలెక్టర్ లేబర్ డిపార్ట్మెంట్ చెందిన అధికారిని ప్రాజెక్ట్ డైరెక్టర్ గా 2005లో నియమించారు ఆయన వచ్చి కూడా ఎనిమిది నెలలు అవుతున్న బాల కార్మిక పాఠశాలలో నిధుల గురించి ఏమి చర్యలు తీసుకోలేదు. రావలసిన బకాయిలు లక్షల్లో ఉండటం గమనార్హం ఇప్పటికైనా జిల్లా అధికారులు తగు న్యాయం చేస్తారని కోరుకుంటు నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గారు సంబంధిత అధికారులపై ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ప్రధాని మోదిపై కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు పేలితే నాలుక కోస్తా.!

**-.నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
నంద్యాల జిల్లా కేంద్రంలో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతోపాటు యువమోర్చా నాయకులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇటీవల ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ ఏఐ సమ్మిట్ కార్యక్రమంలో కాంగ్రెస్ వారు అర్థనగ్న ప్రదర్శన నిర్వహిస్తూ కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో జనసేన మరియుఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ,యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి సూచన మేరకు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు నేతృత్వంలో జిల్లా యువ మోర్చ అధ్యక్షులు శ్రీ సిల్వరి వెంకటేష్, యువ మోర్చ రాష్ట్ర నాయకులు కొట్టె మల్లికార్జున నేతృత్వంలో మరియు నంద్యాల జిల్లా బిజెపి, యువ మోర్చనాయకులతో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత్ లక్ష్యంగా ప్రపంచ టెక్ దిగ్గజాలతో కలిసి ఏ ఐ సమ్మిట్ జరుగుతుండగా యూత్ కాంగ్రెస్ నాయకులు"ఢిల్లీలోని ఏ ఐ సమ్మిట్ హాల్లోకి దూరి,అర్థ నగ్న ప్రదర్శనతో దేశ ప్రతిష్ఠను దిగజార్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్




గూండాలను ఖబడ్దార్ అంటూ హెచ్చరిస్తూ,యూత్ కాంగ్రెస్ నాయకులు, గుండాలు చేసిన చర్యలను ఖండిస్తూ ధర్నా నిర్వహించడం జరిగిందని మీడియాతో పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా యువ మోర్చ అధ్యక్షులు సిల్వరి వెంకటేష్ మరియు యువ మోర్చ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఏ ఐ సమ్మిట్ లో చేసిన చర్యలను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని మీడియాతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్ర శేఖర్,ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్, చాందిని మరియు పసపుల రవీంద్ర కుమార్ , జిల్లా కార్యదర్శి భరత్, మండల అధ్యక్షులు ఈశ్వర్ , ఓబీసీ నాయకులు చల్లా మధు,బాలముని ఎస్సీ మోర్చా నాయకులు బాలముని మరియు యువ మోర్చ జిల్లా అధ్యక్షులు సిలవరి వెంకటేష్ మరియు యువ మోర్చ నాయకులు కొట్టె మల్లికార్జున, వంశీ గౌడ్, జంగం భవానీ, కళ్యాణ్ ఆచారి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


# శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల అద్భుత ప్రతిభ.

**తెగిపోయిన చెవిని తిరిగి అతికించిన డాక్టర్లు. -ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీ హర్ష.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
ఆధునిక వైద్య సాంకేతికత, వైద్యుల అసాధారణ నైపుణ్యం కలిస్తే ప్రాణాపాయం నుండే కాకుండా, కోల్పోయిన శరీర భాగాలను కూడా తిరిగి పొందవచ్చని నంద్యాలలోని శాంతిరాం ఆసుపత్రి వైద్యులు నిరూపించారు. పొలం పనిలో ప్రమాదవశాత్తు తెగిపోయిన ఒక మహిళా రైతు చెవిని అత్యంత క్లిష్టమైన ప్లాస్టిక్ సర్జరీ ద్వారా విజయవంతంగా అతికించారు.

**ప్రమాదం జరిగిన తీరు**
నంద్యాల జిల్లాకు చెందిన కృష్ణవేణి అనే మహిళా రైతు తన పొలంలో వరి కోత మిషన్ వద్ద పనులు నిర్వహిస్తుండగా ఊహించని విధంగా ప్రమాదం జరిగింది. మిషన్ పక్క నుండి వెళ్తున్న సమయంలో ఆమె ఎడమ చెవి పూర్తిగా తెగి శరీరం నుండి వేరుపడింది. గమనించిన తోటి కూలీలు వెంటనే అప్రమత్తమై, తెగిపోయిన చెవి భాగాన్ని భద్రపరిచి బాధితురాలిని వెంటనే శాంతిరాం ఆసుపత్రికి తరలించారు.

**డాక్టర్ శ్రీ హర్ష సమయస్ఫూర్తి**
కేసు తీవ్రతను గమనించిన ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ శ్రీ హర్ష , వెంటనే బాధితురాలిని పరీక్షించారు. తెగిపోయిన భాగాన్ని తిరిగి అతికించడం మైక్రో-వాస్క్యులర్ రెప్లంటేషన్ అనేది వైద్య శాస్త్రంలో ఒక సవాలుతో కూడుకున్న పని. అయినప్పటికీ, డాక్టర్ శ్రీ హర్ష వారి బృందం గంటల తరబడి శ్రమించి, తెగిపడిన



ఆమె చెవి భాగం లోని ఎముకను వాడి ఆమె చెవిని తిరిగి అమర్చబడింది.

**సర్జరీలోని ప్రధానాంశాలు:**
సమయపాలన: ప్రమాదం జరిగిన వెంటనే తెగిపోయిన భాగాన్ని సురక్షితంగా తీసుకురావడం వల్ల సకాలంలో సర్జరీ సాధ్యమైంది.
కోలుకుంటున్న బాధితురాలు: ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్యంగా ఉన్నారని, అతికించిన చెవికి రక్త ప్రసరణ సాధారణంగా జరుగుతోందని వైద్యులు ధృవీకరించారు.

**బాధితురాలి కృతజ్ఞతలు:**
తన ముఖం వికృతంగా మారిపోతుందేమో అని భయపడిన బాధితురాలు కృష్ణవేణి, తన చెవిని తిరిగి యథావిధిగా అమర్చినందుకు డాక్టర్ శ్రీ హర్ష కి శాంతిరాం ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**ప్రజలకు డాక్టర్ శ్రీ హర్ష సూచన:**
"ప్రమాదం జరిగినప్పుడు శరీర భాగాలు తెగిపోతే ఆందోళన చెందకుండా, ఆ భాగాన్ని తడి లేని క్లీన్ ప్లాస్టిక్ కవర్లో పెట్టి, దానిని ఐస్ ముక్కలు ఉన్న మరో కవర్లో ఉంచి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకురావాలి."
నంద్యాల ప్రాంతంలో ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం పట్ల స్థానికులు, బాధితురాలి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ వార్షిక క్రీడా సంబరాలు

## 'బ్లేజింగ్ రాకెట్స్ - 2026' పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**నంద్యాల స్థానిక శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించ తలపెట్టిన వార్షిక క్రీడా వేడుకలు 'బ్లేజింగ్ రాకెట్స్ - 2026' కు సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) ను నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శనివారం ఆవిష్కరించారు.నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాఠశాల యాజమాన్యం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంతటి భారీ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్స్ చైర్మన్ సుధాకర్ , వివిధ పాఠశాలల కరస్పాండెంట్ ఇసాక్ వలి , వికాస్ వలి, ఉత్తేజ్ , హుస్సేన్ భాష, అభ్యుదయ వలి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వడ్డెర గ్రీవెన్స్ కార్యక్రమానికి విశేష స్పందన.






## చైర్మన్ మల్లె ఈశ్వరరావు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 21:**
ఆంధ్రప్రదేశ్ వడ్డెర అభివృద్ధి మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లె ఈశ్వరరావు గారికి నంద్యాల వడ్డె రాజుల సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. శనివారం నంద్యాల టౌన్ 19వ వార్డు పొన్నాపురం కాలనీ బైపాస్ రోడ్డు వద్ద గల శ్రీ ఓంకారేశ్వర కోదండ రామాలయంలో వడ్డె రాజుల సంఘం ఆధ్వర్యంలో "నంద్యాల జిల్లా వడ్డెర గ్రీవెన్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ మల్లె ఈశ్వరరావు గారిని సంఘం నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా చైర్మన్ మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డె ఓబన్న సొంత జిల్లా అయిన నంద్యాల నుండే వడ్డెరుల సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించి, ఈ గ్రీవెన్స్ ప్రోగ్రామ్‌ను ఇక్కడ మొదలుపెట్టామన్నారు. వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి వీటిని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నంద్యాల పట్టణంలో వీర వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. వడ్డె రాజులు నిర్మించిన శ్రీ ఓంకారేశ్వర కోదండ రామాలయ అభివృద్ధికి హామీ ఇస్తున్నాను అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వడ్డె రాజుల సంఘం ప్రతినిధులు వడ్డే చంద్రగిరి వెంకటసుబ్బయ్య, మంజుల సుబ్బరాయుడు, వడ్డే జనార్ధన్, వడ్డే శీను, కర్నూలు జిల్లా వడ్డే సంఘం అధ్యక్షుడు జరపటి తిరుపాలు బాబు, జీవీఎల్ నారాయణ, సంపంగి రామకృష్ణ, బివిఎన్ రాజు, వడ్డే ఓబన్న వారసుడు మంజుల బాల నరసింహుడు, సురేషు, ఆలకుంట్ల నాగేంద్ర శేషగిరిరావు, వడ్డే నాగేశ్వరరావు, పాణ్యం వెంకటస్వామి, వడ్డే గోపాల్ మరియు పెద్ద సంఖ్యలో వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

# మాతృభాషే మన అస్తిత్వం..!

## -అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో వక్తల ఉద్ఘాటన.









ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:
శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో,తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాష ప్రాధాన్యత, భాషా సంరక్షణ అవసరాన్ని విద్యార్థుల్లో నాటే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, కళాశాల ప్రాంగణం విద్యార్థులు హాజరయ్యారు.
ఈ కార్యక్రమానికి రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాతృభాష మన ఆలోచనలకు మూలమని, భావవ్యక్తీకరణకు సహజమైన సాధనం మాతృభాషేనని అన్నారు. విద్య మాతృభాషలో అందితే విద్యార్థుల్లో అవగాహన పెరగడమే కాకుండా సృజనాత్మకత వికసిస్తుందని తెలిపారు. తెలుగు భాషకు ఉన్న గొప్ప చరిత్ర, సాహిత్య సంపదను యువత తెలుసుకొని గర్వించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. మహోన్నతమైన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని, గ్రంథ పఠన అలవాటు చేసుకోవాలని అన్నారు. నూతన విద్యా విధానం మాతృభాషలకు సాహిత్యానికి, కళలకు ప్రాంతీయ కళారూపాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

**ముఖ్య అతిథుల ప్రేరణాత్మక ఉపన్యాసాలు**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పట్టణ ప్రముఖ వైద్యులు, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రభావంతో అనేక భాషలు అంతరించిపోతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో మాతృభాషను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యతగా మారిందన్నారు. భాష ఉన్నప్పుడే సంస్కృతి నిలుస్తుందని, సంస్కృతి ఉన్నప్పుడే సమాజం బలంగా ఉంటుందని వివరించారు. వేమన, సుమతి, కృష్ణ శతకాలు చదవాలని పద్యాలను కంఠస్థ పెట్టాలని తెలుగు భాష పైన సాహిత్యం పైన విద్యార్థులు అభిరుచి ఇష్టాన్ని ఏర్పరచుకోవాలని అన్నారు. తెలుగు భాష మాటకు పాటకు పద్యానికి శ్లోకానికి అనువైన భాష అని అన్నారు.
మరో ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీ యం శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ తెలుగు భాషకు అపారమైన సాహిత్య సంపద ఉందని, భావాలను హృదయానికి హత్తుకునేలా వ్యక్తపరచగల శక్తి మాతృభాషకే సాధ్యమని అన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషను నేర్చుకుంటూనే మాతృభాషను నిర్లక్ష్యం చేయకుండా రోజువారీ జీవితంలో తెలుగును వినియోగించాలని సూచించారు. పాఠశాలలు కళాశాలలో తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కేబివి సుబ్బయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషల ప్రాధాన్యాన్ని గురించి చెబుతూ విద్యార్థులు మాతృభాషలో ఉన్న సౌలభ్యాన్ని మాధుర్యాన్ని గుర్తించాలని అన్నారు. శ్రీమతి ఏఎస్ ప్రగతి మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషల ప్రాధాన్యాన్నీ గుర్తిస్తూ ఇంగ్లీష్ వంటి భాషలను నేర్చుకోవాలని, పట్టు సాధించాలని అన్నారు. మన సహజత్వానికి మాతృభాషలు దగ్గరగా ఉంటాయని సహజమైన భావాలను మాతృభాషలలోనే మనకు తెలియకుండా వ్యక్తం చేస్తామని అన్నారు. ఉపాధి కోసం ఇంగ్లీష్ వంటి భాషలను నేర్చుకున్న అమ్మ భాషను మరవకూడదని అన్నారు.విద్యార్థుల్లో మాతృభాషపై అవగాహన అభిరుచి పెంచుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మాతృభాష ప్రాధాన్యతపై జరిగిన ఉపన్యాసాలు, చర్చలు విద్యార్థుల్లో మంచి అవగాహనను కల్పించాయి. భాషా పరిరక్షణకు సంబంధించిన అంశాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి.విజయవంతంగా ముగిసిన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం వారు ముఖ్య అతిథులను శాలువా పూలమాల మెమెంటోళ్ళతో సన్మానించారు.కార్యక్రమం చివరలో నిర్వాహకులు ముఖ్య అతిథులకు, అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి శ్రీ మోహనరావు, సత్యనారాయణ, మస్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక పూజలు..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.





**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు /పాణ్యం ఫిబ్రవరి 21:**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో చంద్రశేఖర్ ఆజాద్ "రీజనల్ జాయింట్ కమిషనర్, దేవదాయ శాఖ" వారు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు స్వామివారి కంకణ ధారణ, శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'మై టిడిపి' యాప్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:** తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు మరియు పార్టీ సమాచారాన్ని కార్యకర్తలకు వేగంగా చేరవేసేందుకు రూపొందించిన 'మై టిడిపి'యాప్ పోస్టర్‌ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శనివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని "స్టేట్ టు బూత్ – లీడర్ టు కేడర్" అనే నినాదంతో ఈ యాప్‌ను పార్టీ రూపొందించిందని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై సంబంధించిన సమాచారం క్షణాల్లో కార్యకర్తల మొబైల్‌కు చేరుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి అప్‌డేట్ నేరుగా కార్యకర్తలకు అందుతుందని, పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు . యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు ఉంటే 8886629888 నంబర్‌కు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు. నంద్యాల నియోజకవర్గంలోని తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రంగ ప్రసాద్, గోవింద నాయుడు,భాస్కర్, సైలాబ్, నూనెపల్లె జయప్రకాష్ (జెపి), బాలు, జార్జ్, శరత్ పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వ్యవహారంలో యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో గోల్మాల్.

## డబ్బులు తీసుకున్నారు రసీదు ఇచ్చారు -పాత బకాయి ఉందని చెప్పారు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల (యర్రగుంట్ల):** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వ్యవహారం గోల్మాల్ గా మారింది. ఏడాది క్రితం నగదు ఇచ్చి ఇంటి పన్ను చెల్లించి రసీదు తీసుకొని తిరిగి 2026 ఇంటి పన్ను చెల్లించేందుకు వెళ్లిన ఇంటి యజమానులకు గత సంవత్సరం బకాయి ఉందనడంతో అవాక్కయ్యారు.గత ఏడాది ఇంటి పన్ను చెల్లించిన పన్ను రసీదులు చూపించడంతో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది నాలుక కరుచుకున్నారు. ఇంటి పన్నుకు సంబంధించిన బకాయి ఇంటి యజమాని చెల్లించగా లెడ్జర్ బుక్కులో నమోదు చేసుకున్నారు కానీ కంప్యూటర్లో ఎక్కించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు.గత సంవత్సరం బకాయి ఆన్లైన్లో చూపించడం పట్ల ఇంటి యజమాని అడిగిన ప్రశ్నలకు ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ లోని కంప్యూటర్ ఆపరేటర్ సమాధానం చెప్పేందుకు గత రెండు రోజుల నుండి అందుబాటులో లేరని పంచాయతీ అధికారులు తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పన్ను చెల్లించినప్పటికీ ఆన్లైన్లో జమ చేసుకోని సంఘటనలు కోకోల్లుగా ఉన్నాయని సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి కంప్యూటర్ ఆపరేటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు పేర్కొంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 ఫిబ్రవరి 2026

## అధిక శబ్దాలు చేసే బైక్ సైలెన్సర్లను, ఆటో హారన్ లను రోడ్ రోలర్‌తో ధ్వంసం.

**100 బైక్ సైలెన్సర్సులు , 500 ఆటో హారన్ లు ధ్వంసం.**

**స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సైలెన్సర్ల ను, ఆటో హారన్ లను సీజ్ చేసిన కర్నూలు ట్రాఫిక్ పోలీసులు.**





**ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ ఫిబ్రవరి 21:** శనివారం కర్నూలు పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు దగ్గర అధిక శబ్దం కలిగించే 100 సైలెన్సర్స్ లను, 500 ఆటో హారన్ లను జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ కార్యక్రమాన్ని కర్నూలు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడారు. కర్నూలు నగరంలో కొంతమంది యువకులు వారి యొక్క ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్స్ ను మాడిఫైడ్ చేసి అమర్చుకుని, అధిక శబ్దం వచ్చే విధంగా డ్రైవ్ చేయడం తో వారి పై ఒక నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. 100 బైక్ సైలెన్సర్స్ లను , 500 ఆటోల హారన్ లను సీజ్ చేయడం జరిగిందన్నారు.రోడ్ రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రాత్రి వేళల్లో అధిక శబ్దం వచ్చే విధంగా సౌండ్ పోల్యూషన్ చేస్తున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. అటువంటి బైక్ లు, ఆటోల పై కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు, కర్నూలు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలకు , యువతకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన చేస్తున్నామన్నారు. ఎవరైనా మోడిఫై చేసిన సైలెన్సర్లను ద్విచక్రవాహనాలకు, ఆటోలకు హారన్ లు అమర్చినట్లయితే జరిమనాలతో పాటు ఆ వాహానాలను సీజ్ చేస్తామన్నారు. చట్టం ప్రకారం శబ్ద కాలుష్యం చేస్తూ అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్లను ను , ఆటో హారన్ల ను అమర్చుకోకూడదన్నారు.అధిక శబ్దం వలన ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా, వృద్ధులు, చిన్నారులు, రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. మోటార్ వెహికల్స్ చట్టం ప్రకారం అనుమతి లేని మార్పులు చేసిన వాహానాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు వ్యక్తిగత భద్రత పాటించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## నంద్యాలలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్

# రాపిడ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం.

**ప్రారంభించిన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి.**

**రెండు రోజులపాటు జరిగే టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, తెలుగు రాష్ట్రాల జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.**

**విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు,ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం అందజేస్తారు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ శనివారం నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ లాంచనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ ను డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత రెడ్డి చెస్ బోర్డుపై పావులు కదిలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెట్టే క్రీడ అని, నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. చెస్ అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ క్రీడాకారులలో ఏకాగ్రత ఇనుమడింప చేస్తుందని, గెలుపు ఓటములను స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని తద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులపై మార్కులు,ర్యాంకులు కోసం ఒత్తిడి పెంచరాదని, చదువుతోపాటు క్రీడలు, కళలలో ప్రోత్సహించడం ద్వారా వారికి మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం ప్రదానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్,డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ,నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు ఎకరాలలో మొదలైన నమ్మకం

# గ్రామానికే మార్గదర్శకం..!



## బూర్గుల బాషా ప్రకృతి వ్యవసాయ విజయగాథ.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:** నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలంలోని, ముత్యాలపాడు గ్రామంలో ఒక యువ రైతు "ప్రకృతి వ్యవసాయంతో" ఒక పెద్ద మార్పుకు నాంది పలికాడు. ఆయనే బూర్గుల బాషా. కేవలం 27 ఏళ్ల వయసులోనే వ్యవసాయం అంటే కష్టమనే భావనను చెరిపేసి, ప్రకృతితో కలిసి సాగు చేస్తే జీవితం ఎంత అందంగా మారుతుందో చూపించిన యువకుడు. డిగ్రీ పూర్తిచేసిన బాషా ప్రస్తుతం శెట్టివీడు యూనిట్‌లోని సూర్య వి.ఓ.కు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ గా సేవలందిస్తున్నారు. రెండు ఎకరాల ఎర్ర నేల భూమి, బోరు నీటి సదుపాయం, మూడు ఎద్దులు, పది మేకలతో కూడిన పశుసంపద ఇవన్నీ ఆయన వ్యవసాయానికి బలంగా నిలిచాయి. కానీ ఈ ప్రయాణం ఎప్పుడూ సులభంగా సాగలేదు. 2015లో బాషా రసాయన వ్యవసాయంతో తన వ్యవసాయ జీవితం ప్రారంభించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో మినుములు, జొన్నలు సాగు చేశారు. అయితే యూరియా, డిఏపీ, పురుగుమందులపై అధిక ఖర్చులు, నేల సారంలో క్రమంగా తగ్గుదల, నీటి వినియోగం పెరగడం, మార్కెట్లో తక్కువ ధరలు ఇవన్నీ కలిపి వ్యవసాయాన్ని నష్టాల బాట పట్టించాయి. కష్టపడి పండించిన పంటలైనా ఆశించిన ఆదాయం ఇవ్వకపోవడంతో వ్యవసాయం పట్ల నిరాశ మొదలైంది. అలాంటి సమయంలో, 2018లో గుంటూరులో జరిగిన పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ బాషా గారి జీవితాన్ని మలుపు తిప్పింది. రసాయనాలు నేలకే కాదు, మన ఆరోగ్యానికీ శత్రువులు" అనే పాలేకర్ మాటలు ఆయన మనసులో బలంగా నాటుకుపోయాయి. ఆ క్షణమే ప్రకృతి వ్యవసాయాన్ని తన జీవిత మార్గంగా ఎంచుకోవాలని నిర్ణయించుకున్నారు. అహోబిలం వి.ఓ ఐసిఆర్‌పి టీ. పుల్లయ్య మార్గదర్శకత్వంలో, 2018 జూన్ 1న బాషా గారు రెండు ఎకరాల్లో ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని ప్రారంభించారు. పన్నెండు రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి రెండు ఎకరాల్లో వెదజల్లారు. 3540 రోజుల తరువాత రోటావేటర్‌తో కలియదున్ని నేలలో కలిపి నేలలోని సారాన్ని పెంచారు. అనంతరం అదే భూమిలో ఖరీఫ్‌లో మినుములు సాగు చేశారు. విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి, చివరి దుక్కిలో ఘన జీవామృతం చల్లారు. ద్రవ జీవామృతాన్ని నాలుగు దఫాలుగా పిచికారీ చేశారు. పురుగుల నియంత్రణకు అగ్నాస్త్రం, వర్ష కషాయం వాడారు. ఈ ప్రకృతి పద్ధతుల ఫలితంగా పురుగుల సమస్య గణనీయంగా తగ్గింది, నేల జీవంతో నిండింది, పంట ఆరోగ్యంగా పెరిగింది. రెండు ఎకరాలకు 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చి, క్వింటాల్‌కు ₹9,200 ధరతో మొత్తం ₹1,65,600 ఆదాయం లభించింది. పెట్టుబడులు తీసేయగా ₹1,33,600 నికర ఆదాయం రావడం బాషా గారికి ప్రకృతి వ్యవసాయంపై పూర్తి నమ్మకాన్ని కలిగించింది.

ఈ విజయం ఆయనను అక్కడితో ఆపలేదు. ప్రస్తుతం బాషా ఏగ్రేడ్ మోడల్ ,యని టైమ్ మనీ మోడల్‌లను అమలు చేస్తున్నారు. 2025 ఖరీఫ్‌లో ఏగ్రేడ్ మోడల్‌ను రెండు ఎకరాల్లో చేపట్టి, నిమ్మ ప్రధాన పంటగా, చుట్టూ వివిధ పండ్లు, కూరగాయలు, అంతర పంటలతో జీవ వైవిధ్యాన్ని పెంచుతున్నారు. తక్కువ పెట్టుబడితోనే ఇప్పటివరకు మంచి ఆదాయం పొందుతూ, భూమి సారాన్ని మరింత బలపరుస్తున్నారు. అలాగే 20 సెంట్లలో అమలు చేస్తున్న ఏటీఎం మోడల్ బాషా జీవితంలో స్థిర ఆదాయానికి ఆధారంగా నిలిచింది. ప్రతివారం వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలను తీర్చడమే కాకుండా, రసాయన రహిత కూరగాయలను ఇంటికే అందిస్తోంది. "డబ్బు కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా ప్రకృతి వ్యవసాయం అవసరం" అనే భావన ఆయన జీవితంలో ప్రతిఫలిస్తోంది.

ప్రకృతి వ్యవసాయం వల్ల నేలలో వానపాములు పెరిగాయి, నీటి నిల్వ సామర్థ్యం మెరుగైంది, ఖర్చులు గణనీయంగా తగ్గాయి. మార్కెటింగ్ విషయంలో కూడా నేరుగా వినియోగదారులకే విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారు. బాషా కృషిని నంద్యాల జిల్లా ఏపీ.సి.ఎన్ అధికారులు ప్రశంసించారు. ఆయన ప్రభావంతో సోదరులు, పొరుగువారు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు. ఒక యువ రైతుగా ఆయన చూపిస్తున్న దారి అనేక మందికి ప్రేరణగా మారుతోంది.

---

నేను నా కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారం పండించగలుగుతున్నాను. ప్రతి రైతు కనీసం అర ఎకరంలో అయినా పి.ఎం.డి.ఎస్. ప్రయత్నించాలి. అని బాషా చెబుతున్నారు. బాషా విజయాన్ని చూసి చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 3040 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారారు. అంతేకాకుండా, నాగర్ భాష అనే మరో రైతు ఇటీవలే లిజీవ వనరుల ఉత్పత్తుల కేంద్రం ను స్థాపించి, ముత్యాలపాడు గ్రామ పరిసర ప్రాంత రైతులకు జీవ ఎరువులు, కషాయాలు మరియు ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్లను అందిస్తూ సేవలందిస్తున్నారు. ప్రకృతితో కలిసి సాగు చేస్తే జీవితం ఎంత అందంగా మారుతుందో బి. బాషా ప్రయాణం మనకు నేర్పుతుంది. ఇది కేవలం ఒక రైతు కథ కాదు ఇది భూమిని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకునే మార్గం.

## కలెక్టరేట్ ఆవరణలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం.

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 21:** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్వయంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు. కలెక్టరేట్ ప్రధాన ఆవరణతో పాటు పి.జి.ఆర్.ఎస్ హాల్ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించి, ఒక చిన్న కాగితం కూడా కనపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చురుకుగా పాల్గొని పరిశుభ్రతపై తమ నిబద్ధతను చాటారు. ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా భావించి శుభ్రత కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమక్షంలో సిబ్బంది అందరూ "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, శుభ్రతను జీవిత విధానంగా అవలంబించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# నిబద్ధత కలిగిన వ్యక్తి మాదాల శ్రీనివాసులు.

**తుది శ్వాస వరకు నమ్ముకున్న లక్ష్యం కోసం పని చేశారు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
విద్యార్థి నాయకుడుగా సిపిఎం నాయకుడిగా, జర్నలిస్ట్ నాయకుడిగా విద్యార్థి సమస్యలపైన, ప్రజల సమస్యపైన, జర్నలిస్ట్ ల సమస్యలపైన పని చేసిన వ్యక్తి మాదాల శ్రీనివాసులని, నమ్ముకున్న లక్ష్యం కోసం తుది శ్వాస కోసం పని చేసిన వ్యక్తి మాదాల శ్రీనివాసులని సిపిఎం జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని టీ. నరసింహయ్య భవన్ లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాదాల శ్రీనివాసులు సంస్మరణ సభను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్, ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ అబ్దుల్ సమద్ తదితర నాయకులు మాదాల శ్రీనివాసులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు ఆర్ధనంతరంగా మృతి చెందడం బాధాకరమని ఆయన లేని లోటు ప్రజా తంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. 1984–85 మధ్యలో ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి ఉద్యమంలో పని చేస్తూ అటు విద్యార్థుల సమస్యలపైన, తరువాత యువజన నాయకుడిగా వార్డ్ లలో ప్రజా సమస్యల పైన పని చేశారన్నారు. తదనంతరం ప్రజాశక్తి లో చేరి తుది శ్వాస వరకు పాత్రికేయుడిగా ఒకే పత్రికలో కొనసాగరన్నారు. పాత్రికేయుడిగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిక్కచ్చిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పని చేశారాని, రైల్వే స్టేషన్ ఏరియాలో రోడ్డు సైడ్ చిన్న వ్యాపారుల సమస్యలపైన ఆయన పని చేశారన్నారు. తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం అహర్నిశలు పని చేశారాని ఆయన సేవలను రమేష్ కుమార్ కొనియాడారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.నాగరాజు మాట్లాడుతూ పత్రికా రంగంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నీకచ్చిగా పని చేశారు.





సమాజ మార్పులో శ్రీనివాసులు పని చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు.
ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ మాదల శ్రీనివాస్ తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని మంచి నిబద్ధత కలిగిన వ్యక్తి. ఏదైనా ఒక సమాచారాన్ని వార్తరూపంలో ఇవ్వాలంటే లోతుగా అధ్యయనం చేసి వార్త ఇచ్చేవాడన్నారు.
సాహితి స్రవంతి లో కూడా బాగా పని చేసి సాహితి రంగాన్ని ముందుకు తీసుకెళ్లారని, ఆయన మృతికి సంతాపం తెలుపుతూ.. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థి, యువజన రంగంలో పని చేశారని పత్రికా రంగంలో సుదీర్ఘకాలం పాటు ఆయన ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పనిచేశారన్నారు. ఆయన కోరుకున్న సమసమాజం కోసం మనం పని చేయాలన్నారు. అప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు. ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం, ప్రజాశక్తి రిపోర్టర్, ఏపీ డబ్యూ జె ఎఫ్ నాయకులు మౌలాలి, జగన్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జగజ్జననీ దేవాలయంలో ఘనంగా

# అయిదు రోజులు ప్రతిష్ఠా వార్షికోత్సవాలు.

**... శ్రీ జగజ్జననీ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు. ...భక్తులు అందరికీ ఆహ్వానం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 21:**
నంద్యాల పట్టణంలో ఈ నెల 23 నుంచి అయిదు రోజులు శ్రీ జగజ్జననీ అమ్మవారి ప్రతిష్ఠా వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే 2 వ శ్రీ జగజ్జననీ దేవాలయం మన నంద్యాలలో ఉండడం ఎంతో పుణ్యం చేసుకున్న వారం అవుతాము. శ్రీ జగజ్జనని అమ్మవారు మొదటి దేవాలయం హిమాలయాల్లో ఉందని పండితులు పేర్కొంటున్నారు. హిమాలయాల్లో ఉన్న దేవాలయం సందర్శించాలంటే మానవ మాతృనికి సాధ్యం కాదని తెలుస్తోంది. నంద్యాలలో 17 ఏళ్ల క్రితం శ్రీ జగజ్జననీ అమ్మవారి ఆలయం ప్రతిష్ఠ చేశారు. మొదట అమ్మవారి చిన్న విగ్రహం ఏర్పాటు చేసి అంచలంచెలుగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. అమ్మవారిని కొలిచినవ్వారికి ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు, ఆరోగ్యం కుదుటపడటంతో భక్తులు నమ్మకంతో దర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దేవాలయంలో ఉన్నవారికి, లేనివారికి అనే బేదం లేకుండా పూజలు నిర్వహిస్తారు. ఆలయంకు వచ్చే ప్రతి భక్తుడు వద్ద ఒక్క పైసా డబ్బులు తీసుకోకుండా కుంకుమార్చన పూజలు నిర్వహిస్తారు. ఆలయంలో సాంప్రదాయ కట్టుబాట్లు పాటించాలి. ప్రతి రోజు భక్తుల కోరికలు తగ్గట్టుగా రాహు కాలం, యమ గండం పూజలతో పాటు ప్రతి నెల పౌర్ణమి, అమావాస్య పూజలు నిర్వహిస్తారు. అమ్మవారికి పుట్టింటి, పట్టు చీరే కార్యక్రమం సైతం ఎలాంటి టికెట్టు కానీ రుసుము కానీ తీసుకోరు. భక్తులు సమర్పించే కానుకలు స్వప్రయోజనాల వాడకుండా దేవాలయం అభివృద్ధికి ఖర్చుపెడుతున్నారు. దేవాలయం కు సంబంధించి ఎలాంటి ప్రచారాలకు డబ్బులు వృథా చేయకుండా అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తున్నారు. ఆలయం కు వచ్చే భక్తులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. విశ్వంలో సర్వజనుల ఆరోగ్య యోగ క్షేమాలు ముఖ్యమే. ఆనందంగా ఉండడం కోసం అన్ని ప్రార్థనాలయాల్లో జప, తప, హోమ, అభిషేక, అర్చనలు, ధర్మ, ధార్మిక పూజలు జరిగేలా మేధావులు, సాధుసంతులు, రాజులు, అధికారులు, పెద్దలు, తగిన జాగ్రత్తలు సాగేలా చర్యలు తీసుకోవాలన్నది ధర్మ స్థాపన. ప్రతి సంవత్సరం పాల్గుణ శుద్ధ సప్తమి నుండి ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వరకు శ్రీ జగజ్జననీ అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ జగజ్జననీ ప్రతిష్ఠా సప్త దశ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23 సోమవారం ఉదయం గణపతి పూజతో ప్రారంభం తో పుణ్యాహ వాచనం, శాల ప్రవేశం, రుత్రిగ్వరణములు, మంటప పూజాదికం, కలశ స్థాపన, అమ్మవారి అభిషేకం, మహామంగళ హారతి తో ప్రారంభించి భక్తులు ఆరోజు అమ్మవారికి ఉదయం ఆరు గంటల నుంచే కొత్త చెంబు తో మంచినీరు, పుణ్య నదుల నీటితో అమ్మవారికి అభిషేకం చేస్తారు, నీటితో పాటు భక్తులు 100 గ్రాముల గోపురం మార్క్ కుంకుమ, పసుపు అందిస్తారు, సాయంత్రం అగ్ని ప్రతిష్ఠాపన దీక్షా హోమం, ప్రదోష పూజలు నిర్వహిస్తారు. మంగళవారం భక్తులు ఇంటి నుంచి కలశాలు, వారి శక్తికి తగ్గట్టు ఎన్ని లీటర్లు అయినా అమ్మవారికి అవుపాలతో కిరాభిషేఖం చేస్తారు. ఆ రోజు సాయంత్రం భక్తులు అన్ని రకాల పండ్లతో దండలు కట్టుకొని ఆలయానికి వస్తె వాటిని అమ్మవారికి అలంకరించి దేవాలయంలో చుట్టూ పండ్లతో అలంకరిస్తారు. మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు పండ్ల దండలు అలంకరిస్తారు. బుధవారం సాయంత్రం నుంచి గురువారం సాయంత్రం వరకు అన్ని రకాల కూరగాయలతో చేసిన దండలు అలంకరిస్తారు. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం వరకు వివిధ రకాల పూలతో చేసిన దండలతో అలంకారం చేస్తారు. శుక్రవారం అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ వార్షికోత్సవ దినాల్లో భక్తులు కు వసతి ఉంటే ఇంటి నుంచే గండా దీపం తీసుకొని రావచ్చు. అయిదు రోజులు జరిగే వార్షికోత్సవ వేడుకలకు భక్తులు అందరికీ ఆహ్వానం పలుకుతున్నారు. వార్షికోత్సవానికి వచ్చే భక్తులు ఆలయ సంప్రదాయాలు పాటించి, అమ్మవారి కృపకు పాత్రలు కండి. దేవాలయ అభివృద్ధికి చేతులు కలపండి.




# ప్రతి కుక్కకూ ఓ రోజు వస్తుంది

**ఎన్ని కేసులు పెట్టినా, చావనైనా చస్తాను**

**ఎట్టిపరిస్థితుల్లో నేను తగ్గనే తగ్గను -వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు**

అమరావతి,**ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రతి కుక్కకూ ఒక రోజొస్తుంది. ఈ రాంబాబు అనే కుక్కకు కూడా ఓ రోజు వస్తుంది. అప్పుడు తగ్గనే తగ్గను' అని ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న ఆయన, బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. అనంతరం నిన్న గుంటూరులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశానికి ముందు, ఆయన తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. తనపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించారని జగన్‌కు వివరించారు. దీనిపై స్పందించిన జగన్, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, న్యాయపోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ, తాను ఆవేశంలో అన్న మాటలపై రియలైజ్ అయ్యానని తెలిపారు. జైలు జీవితాన్ని ఎంజాయ్ చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. తన పోరాటం మాత్రం ఆగదని స్పష్టం చేశారు. 'ఎన్ని కేసులు పెట్టుకున్నా తగ్గను. చావనైనా చస్తాను గానీ, తగ్గే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు.

# కార్లతో ర్యాలీతో నోటీసుల ఉల్లంఘన..

**అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు**

అమరావతి, **ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి** మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదయింది. ఆయనతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు..

**సర్వదర్శనానికి 20 గంటల సమయం**

తిరుమల, **ఫిబ్రవరి 21 ఆంధ్ర ప్రగతి**
తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. గురువారంతో పోలిస్తే దర్శన సమయం 10–12 గంటల నుంచి ఒక్కసారిగా 20 గంటలకు చేరడం రద్దీ తీవ్రతకు అద్దం పడుతోంది. మరోవైపు, రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, దర్శన సమయాన్ని తగ్గించే లక్ష్యంతో టీటీడీ అదనపు ఈవో ఆధ్వర్యంలో నిన్న ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డేటా ఆధారిత వ్యూహంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

........

# జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం.

**మన ఇంటి లాగే మనం పనిచేసే చోట పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలి. -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఫిబ్రవరి 21:**
ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి 3 శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క పిలుపుమేరకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లు పోలీస్ కార్యాలయాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులతో, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నేడు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లు పోలీస్ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ , ఫ్యాక్షన్ జోన్ కార్యాలయాలు, సాయుధ బలగాల కార్యాలయాలు,



మోటార్ వెహికల్ కార్యాలయం, మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు పోలీస్ కార్యాలయాలలో జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ కార్యాలయాలు మరియు చుట్టు పక్కల ప్రాంగణాలను సమగ్రంగా పరిశుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధులు నిర్వహించే చోట వాతావరణాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవడం సిబ్బంది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా పనిచేసే చోటా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అనారోగ్య సమస్యలు అనగా డెంగ్యూ, మలేరియా విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.



